# స్వచ్ఛత వైపు సాగుదాం...

## రైల్వే అధికారి రాకేష్ తివారీ

**డాబాగార్డెన్స్, న్యూస్‌టుడే:** ప్రధాని మోదీ పిలుపుతో భారతీయ రైల్వే ఆదేశాల మేరకు తూర్పు కోస్తా రైల్వే వాల్తేర్ డివిజన్ పరిధిలో శనివారం నుంచి వారం పాటు చేపట్టిన 'స్వచ్ఛభారత్ - స్వచ్ఛ రైల్'పై ప్రత్యేక ప్రచార కార్యక్రమం ఆదివారంతో ముగిశాయి. దీంట్లో భాగంగా స్వచ్ఛ పర్యావరణం, స్వచ్ఛ స్టేషన్, స్వచ్ఛ రైల్ గాడీ, స్వచ్ఛ నీరు, స్వచ్ఛ పరిసరాలు, స్వచ్ఛ సహాయత, స్వచ్ఛ సంభాషణ, స్వచ్ఛ సమర్పణ, స్వచ్ఛ ఆహార్ తదితర అంశాలపై ప్రయాణికులతో పాటు ప్రజల్లో అవగాహన కలిగించారు. ర్యాలీలు, అవగాహన సదస్సులతో పాటు రైల్వే పరిసరాల్లో నాటికలు వేశారు. రైల్వే ఉద్యోగులే కాకుండా స్కౌట్స్ అండ్ గైడ్స్, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలను భాగస్వామ్యం చేయడంతో ఈ కార్యక్రమం విజయవంతమైనట్లు ముగింపు రోజు పర్యటించిన చీఫ్ ఎలక్ట్రికల్ లోకో ఇంజినీర్ రాకేష్ తివారీ అన్నారు. ఆదివారం పర్యటించిన ఆయన ప్లాట్‌ఫాంలపై ఉండే పలు ఆహార దుకాణాలను సందర్శించారు. వాటి యాజమాన్యాలు పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేశారు. జన్ ఆహార్, రైల్ ధాబా భోజనశాలల్లో వంట గదులను పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు స్టేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్లాట్ ఫాంపై స్టాల్‌ను పరిశీలిస్తున్న రాకేష్ తివారీ తదితరులు